విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  శనివారం 31 ఆగస్టు 2024  పేజీలు : 4 వేల : 2.00


### సీఎం రేవంత్ రెడ్డికి వేములవాడ అర్చక బృందం

## వేద ఆశీర్వచనం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చక బృందం వేద ఆశీర్వచనం అందజేశారు.శుక్రవారం హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆశీర్వచనం అందించి రాజన్న ప్రసాదం అందజేశారు.వేములవాడ ఆలయ విస్తరణ కోసం 50 కోట్ల రూపాయలు కేటాయించినందుకు ఎమ్మెల్యేతో పాటు ఆలయ ఈవో వినోద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ విస్తరణ కోసం నమూనాలకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రికి తెలియజేశారు. వెంటనే శృంగేరి పీఠం అనుమతి తీసుకొని విస్తరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.ముఖ్యమంత్రిని స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ తో పాటు పలువురు కలిశారు. ఆలయ విస్తరణకు సంబంధించిన డిజైన్స్, నమూనాకు శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉందని ఆలయ అర్చకులు సీఎంకు తెలిపారు. వెంటనే వెళ్లి శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## శ్రీవారి లడ్డూ విక్రయాల్లో టీటీడీ మార్పులు





తిరుమల శ్రీవారి లడ్డూ విక్రయాల్లో టీటీడీ మార్పులు చేసింది.ఇకపై దర్శనం చేసుకోని భక్తులు లడ్డూలు పొందాలంటే తప్పనిసరిగా ఆ?ధార్ కార్డు చూపాలని, వారికి కేవలం రెండు లడ్డూలు మాత్రమే విక్రయించాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం తిరుమలలోని లడ్డూకాంప్లెక్స్‌లో దర్శనం చేసుకున్న ప్రతి భక్తుడికీ ఓ లడ్డూను ఉచితంగా ఇవ్వడంతో పాటు అదనంగా లడ్డూలు కావాలంటే రూ.50 చొప్పున విక్రయించేది. దర్శనం చేసుకోకపోయినా రూ.50 చొప్పున అదనపు లడ్డూలు పొందే వెసులుబాటు ఉండేది. అయితే ఇటీవల లడ్డూలను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే దళారీల సంఖ్య పెరిగిపోయిందనే ఫిర్యాదులతో టీటీడీ మార్పులు చేపట్టింది. గురువారం వేకువజాము నుంచి దర్శన టికెట్, టోకెన్ కలిగిన భక్తులకు ఉచిత లడ్డూతో పాటు అదనంగా రెండు లడ్డూలు విక్రయించారు. దర్శనం చేసుకోని భక్తుల నుంచి ఆధార్ కార్డు తీసుకుని ఆ వివరాలను నమోదు చేసిన తర్వాత రెండు లడ్డూలను రూ.50చొప్పున విక్రయించారు. దళారీలను అరికట్టేందుకు టీటీడీ తీసుకున్న ఈ నిర్ణయం మంచిదే అయినప్పటికీ రద్దీరోజుల్లో భక్తులు ఇబ్బంది పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. రద్దీరోజుల్లో చాలా మంది భక్తులు దర్శనం లభించకపోయినప్పటికీ కనీసం లడ్డూలైనా తీసుకువెళదామని భావిస్తారు. అయితే టీటీడీ తాజా నిర్ణయంతో అలాంటి భక్తులకు ఆధార్‌కార్డుపై కేవలం రెండు లడ్డూలు మాత్రమే అందనున్నాయి. సామాన్య భక్తుల కోసమే ఈ నిర్ణయం...సామాన్య భక్తుల ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనం వద్ద గురువారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. దళారుల బెడదను అరికట్టడమే లక్ష్యంగా, శ్రీవారి భక్తులకు విక్రయించే లడ్డూ ప్రసాదాలను మరింత పారదర్శకంగా విక్రయించేందుకు టీటీడీ చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. దర్శనం చేసుకోని భక్తులకు ఆధార్‌తో లడ్డూలను విక్రయించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. లడ్డూకాంప్లెక్స్‌లోని 48 నుంచి 62వ నెంబరు వరకు ఉన్న కౌంటర్లలో ఈ లడ్డూలను పొందవచ్చన్నారు. ఆధార్‌పై రెండు లడ్డూలు తీసుకునే భక్తులు మరుసటి రోజు మరో రెండు లడ్డూలు కూడా పొందవచ్చన్నారు. ఇక దర్శనం చేసుకున్న భక్తులకు గతంలోలానే ఒక ఉచిత లడ్డూతో పాటు అదనంగా లడ్డూలు కావాలంటే లభ్యతను బట్టి 4 నుంచి 6 లడ్డూలు కొనుగోలు చేయవచ్చన్నారు. సోషల్‌మీడియా, కొన్ని ఛానళ్లలో ప్రసారమవుతున్న నిరాధార ఆరోపణలను భక్తులు నమ్మవద్దని కోరారు.

### గాజాలోని మూడు రోజులపాటు పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్...

## తాత్కాలికంగా కాల్పుల విరమణ



ఇజ్రాయెల్, హమాస్ మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాత్కాలికంగా కాల్పుల విరమణకు అంగీకరించారు. పోలియో వ్యాక్సినేషన్ కోసం కాల్పులు విరమణ జరపాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి.కాల్పుల విరమణకు ఇరువురు అంగీకరించారు. గాజాలోని ప్రతి జోన్ పరిధిలో మూడు రోజులపాటు పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించనున్నారు. దీంతో ఈ మూడు రోజులు కాల్పుల విరమణకు తాత్కాలిక బ్రేక్ ఏర్పడింది. మొదట సెంట్రల్ గాజాలో, రెండో విడతగా దక్షిణ గాజాలో, ఆఖరిగా ఉత్తర గాజాలో పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ను చేపట్టనున్నారు. ఈ డ్రైవ్లో భాగంగా దాదాపు 6.40 లక్షల మంది పాలస్తీనా చిన్నారులకు పోలియో టీకాలు వేయనున్నారు. పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ ఆదివారం ప్రారంభం కానుంది. గాజా స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ అధికారి రిక్ పీపర్ కార్న్ తెలిపారు. ఈ డ్రైవ్ను మూడు రోజులపాటు జరపాలని అనుకున్నా గత అనుభవాలను బట్టి అదనపు రోజులు అవసరం అవుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎమర్జెన్సీ డైరెక్టర్ మైక్ ర్యాన్ అన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో గాజాలో నెలకొన్న పరిస్థితులపై జరిగిన సమీక్ష సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. గాజాలో ఇటీవల టైప్ 2 పోలియో వైరస్ కేసు నమోదైంది. 10 నెలల చిన్నారి పక్షవాతానికి గురైనట్టు ఆగస్టు 23న ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించింది. 25 ఏళ్లలో గాజాలో ఇదే తొలి పోలియో కేసు ఇదే కావడం గమనార్హం. దీంతో వెంటనే అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆదివారం నుంచి పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ కు సన్నద్ధమైంది.

## హైడ్రా పేరు చెప్పి భయపెట్టి వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...




హైడ్రా పేరు చెప్పి భయపెట్టి.. బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, అలాంటి వారి భరతం పట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు..కూల్చకుండా, కూలుస్తామని భయపెడుతూ కొందరు భారీగా వసూళ్లు చేస్తున్నారని తనకు అనేక ఫిర్యాదు అందాయని ఆయన పేర్కొన్నారు.. దీనిపై స్పందించిన రేవంత్ గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు వసూళ్లకు పాల్పడినా తాట తీసుడే అన్ని హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతా కొత్త డ్రామా..



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని, ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు.ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నారన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. సెల్ఫీ దిగి నేను రైతునని రైతు నిరూపించుకోవాలా అని ప్రశ్నించారు.ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ చేసిందన్నారు. మొన్న ఖమ్మంలో పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్ అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు.'మాఫీకానీ రుణమాఫీ.. రైతులను అనుమానిస్తున్న రేవంత్ సర్కార్. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతా కొత్త డ్రామా.. ఇచ్చేది పక్కన బెట్టి వాపస్‌పై దృష్టి. మొన్న ఖమ్మంలో ముసలవ్వ పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్. కేసీఆర్ రైతు రాజును రాజు చేస్తే.. రు అనుమానిస్తూ వేధిస్తున్నారు. ఇప్పటికే మాఫీపై మంత్రులు, ముఖ్యమంత్రి జూటా మాటలు అసత్య ప్రచారాలు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు.. సెల్ఫీ దిగి నేను రైతును అని రైతు నిరూపించుకోవాలా?. ఆడలేక మ్దదెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన' అంటూ ట్వీట్ చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఆక్రమణదారుల గుండెల్లో హైడ్రా రైళ్లు...




తెలంగాణలో హైడ్రా ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఆక్రమణదారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. హైడ్రా దూకుడుకు ప్రభుత్వం కూడా మద్దతుగా నిలుస్తోంది.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని 13 చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలపై చర్యలు తీసుకుని, వాటిని తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు ఈ నెల మూడో తేదీ నుంచి నిర్మాణదారులు, సంస్థల ప్రతినిధులకు నోటీసులిస్తున్నారు. వారం రోజుల నుంచి నెల రోజుల్లోపు నిర్మాణాలను ఖాళీ చేయని పక్షంలో తామే కూల్చేస్తామని చెబుతున్నారు. శేరిలింగంపల్లి మండలంలోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో ఎక్కువగా నిర్మాణాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో కొన్ని సివిల్ సర్వీస్ అధికారుల పేరుపై ఉన్నాయి. ఐఆర్ఎస్ అధికారి చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి క్యాంపు కార్యాలయం, కొన్ని సినీ ప్రముఖులకు చెందినవి ఉన్నాయి. చెరువుల ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్లలో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సర్వే చేశారు. మాదాపూర్‌లోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో చాలామంది జీప్లస్3, మరికొందరు డూప్లెక్స్ ఇళ్లు నిర్మించుకున్నారు. పెద్ద చెరువు, గంగారం చెరువు, నల్లగండ్ల చెరువు, ఉప్పల్‌లో నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లోనూ ఈ తరహా నిర్మాణాలే ఉన్నట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు.శేరిలింగంపల్లి మండల పరిధిలో దుర్గం చెరువుతో పాటు ఐదు చెరువులున్నాయి. వీటి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధుల్లో 340 కట్టడాలను గుర్తించాం. వాటి వివరాలను రెండు నెలల క్రితమే హైకోర్టుకు అందజేశాం. ఆయా నిర్మాణాలను తొలగించేందుకు నిర్మాణదారులకు నోటీసుల్లో గడువు ఇవ్వాలని హైకోర్టు అదనపు ఏజీ ఈ నెల 2న లేఖ రాశారు. దీంతో ఆగస్టు 3న 240 మంది నిర్మాణదారులు, సంస్థల ప్రతినిధులకు నోటీసులు ఇచ్చాం. మరో 72 కట్టడాలను గుర్తించి వివరణ ఇవ్వాలని కోరాం అన్నారు.

# బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**వేములవాడ, ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలోని బాలుర వసతిగృహాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని, ప్రాథమిక విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ఆవరణ, బియ్యం, ఆహార పదార్థాలు, కూరగాయలు పరిశీలించి, రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు. విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆయా సబ్జెక్టుల్లో నైపుణ్యాలు పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# అనుమానస్పదంలో మైనర్ బాలిక మృతి



**హన్మకొండ ఆగస్టు30(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా కేయూ ఎక్స్ రోడ్ దగ్గరలోని విద్యా నగర్ కాలనీకి చెందిన రామ లిఖిత వయసు 16 సంవత్సరాలు గురువారం రోజున కాలేజీ నుండి సాయంత్రమైనా ఇంటికి రాకపోవడం వల్ల తల్లిదండ్రులు ఆందోళనకు గురై 100 డయల్ చేయడం వల్ల సుబేదారి పోలీసులు తక్షణమే స్పందించి అమ్మాయి వాడే మొబైల్ ఫోన్ లొకేషన్ తీయడం ద్వారా వడ్డేపల్లి చెరువు సమీపంలో రావడం జరిగింది తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బంది వడ్డేపల్లి పరిసర ప్రాంతంలో వెతకడం వల్ల ఈరోజు మార్నింగ్ శవం బయటికి కనబడడంతో వెలికి తీసి ఎంజీఎం మార్చారుకి తలపించడం జరిగింది. వారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్సై రాజ్ కుమార్ తక్షణమే అనుమానాస్పద మృతిగా ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగింది.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ,పూరెల్లి రవీందర్, కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాం బాబు, నారాయణ,ఉడుతల రాము,మహేష్,కార్తిక్ తదితరులు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**-ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన యువనాయకులు**

**వేములవాడ, ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ మండలం వట్టెముల గ్రామంలో 5 వ వార్డులో మెయిన్ రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ఇళ్లలోకి చేరడం జరుగుతుంది. దీనివల్ల అక్కడ ఉన్న పాత ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉంది, ప్రజలు, వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు, పైపులైన్ వేసి అక్కడ నీళ్లు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ముందు కూడా నీళ్లు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, అంగన్వాడీ భవనం కూడా కూలిపోయే ప్రమాదం ఉంది, అలాగే 7 వ వార్డులో కూడా వర్షపు నీళ్లు నిలవడం వల్ల దోమలు చేరుతున్నాయి, డెంగ్యూ వ్యాపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో వర్షపు నీళ్లు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని,ఎంపీడీవో కి విన్నవించడం జరిగింది.

# యూత్ కాంగ్రెస్ మిత్రుడు శ్రీకాంత్ ఘనంగా జన్మదిన వేడుకలు



**మహబూబ్ నగర్. ఆగస్టు 30 ( మన వార్తా ప్రతినిధి)**షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మిత్రుడు శ్రీకాంత్ ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శాలువా కప్పి, స్వీట్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు, రాబోయే రోజుల్లో యూత్ కాంగ్రెస్ తరపున యువతకు తోడుగా అండగా ఉండాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల మాజీ జడ్పీటీసీ వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బోడుప్పల్ లోని పలు కాలనీలో నేడు విద్యుత్ అంతరాయం



**బోడుప్పల్, ఆగస్టు 30(మన వార్త** )బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 31వ తేదీ శనివారం రోజున విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3.00 నుండి 4.30 గంటల వరకు ఈస్ట్ బాలాజీ హిల్స్, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ లలో ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని

## ఎమ్మెల్యే కి వినతి పత్రం ఇచ్చిన రియలెస్టేట్ ఏజెంట్స్



**మహబూబ్ నగర్.ఆగస్టు 30 (మన వార్తా ప్రతినిధి)** .ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేసి రియలెస్టేట్ రంగాన్ని బ్రతికించాలని శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ జాక్ ( యం ఆర్ ఎ జాక్) మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో వేల కుటుంబాలు రియలెస్టేట్ రంగాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నారని, ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి గతంలోనే తీసుకుని వెళ్లి పరిష్కారించాలని కోరినట్లు చెప్పారు. దానికి ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మరోసారి మీ సమస్య ను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత వరకు మీకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అహ్మద్ అలి, హైదర్ అలీ, చందూ యాదవ్ , రవికిరణ్, ఇ.క్రిష్ణయ్యె , ఎ.రామస్వామి, ప్రవీణ్ కుమార్, హరిబాబు, ఆంజనేయులు, కిరణ్ కుమార్, టి.వెంకటేష్ గౌడ్, ఎల్.రమేష్

# బద్ది పోచమ్మ ఆలయం వద్ద చినుకులు పడితే చిత్తడే...



**వేములవాడ ఆగస్టు 30 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సమీప ఆలయమైన బద్ది పోచమ్మ ఆలయ ప్రాంతంలో వర్షం పడితే బురదమయం అవుతుండటంతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు ఈ పరిస్థితి తీరు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ముఖ్యంగా బద్ది పోచమ్మ ఆలయానికి భక్తులు బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకునే సమయంలో మహిళా భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది భక్తులు మాట్లాడుతూ భక్తులకు లోపలికి వెళ్లే దారి మొత్తం బురదతో మరియు వర్షం నీరుతో కూడి ఉండటం వలన భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీనిపై ఆలయ అధికారులు స్పందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన చర్మకారుల సంఘం






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి )**తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డా.ఆరేపల్లి రాజేందర్ ఆదేశాల మేరకు ఈరోజు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహని కలిసి ప్రభుత్వానికి, హైడ్రాకు కృతజ్ఞతలు తెలియజేసి గచ్చిబౌలిలోని లీడ్ క్యాప్ టి జి ఎల్ ఐ పి సి అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేతల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, హైడ్రాకు , ఇండస్ట్రియల్ మినిస్టర్ శ్రీధర్ బాబు కి మరియు లీడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి ఎండి శ్రీనివాస నాయక్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలు ప్రభుత్వానికి అండగా ఉంటారని ర్యాలీ గా అక్రమ కట్టడాల కుల్చివేతల ప్రదేశానికి వెళ్లి సందర్శించిన తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ. హైడ్రాకు అభినందనలు తెలుపుతూ గచ్చిబౌలిలో ఉన్న 42 ఎకరాల అక్రమ కట్టడాలను కూల్చిన విధంగానే తెలంగాణ లో ఉన్న ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్నటువంటి లిడ్ క్యాప్ భూములను పరిరక్షించి లిడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి సంస్థకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీలు తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ ని ప్రవేశపెట్టాలని 1200 కోట్లు బడ్జెట్ కేటాయించి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని మీ డిపార్ట్మెంట్ తరఫున ప్రభుత్వానికి రిక్వెస్ట్ లెటర్ రాయాలని టీజిఎల్ఐపిసి జనరల్ మేనేజర్ ప్రవీణ్ కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించిన రెండు మెగా లెదర్ పార్కులను వెంటనే ప్రారంభించి ట్రైనింగ్ పొందిన ఆర్టిజన్స్ కి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిధంగా మాదిగ, మాదిగ ఉప కులాల నిరుద్యోగ యువత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చిట్యాల మొగిలి , నాగరాజు కన్వీనర్ శ్రీ కూసపాటి శ్రీనివాస్ , ట్రెజరర్ మొలుగు రాజు మందమర్రి లెదర్ పార్క్ ఇంచార్జ్ ఆర్టిజన్ కలవల శంకర్ జమ్మికుంట లెదర్ ఇండస్ట్రీ ఆర్టిజెన్స్ రామంచ రాజారాం , కొండయ్య వీరాస్వామి,పోశెట్టి , సంపత్ కొమురయ్య శ్రీను హైదరాబాద్ యో

# ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలి

## సీతక్క అధికారులకు దిశానిర్దేశం...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి )**అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్డును రెండు ముక్కలు చేసి పిల్లలకివ్వాలని అంగన్వాడీల్లో అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరిచేలా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. అంగన్వాడీ టీచర్లకు ప్రతి నెలా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఆయాలకు కూడా వర్తింపజేయడం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో తలెత్తే సమస్యలను పరిష్కరించవచ్చని సూచించారు.మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయం నుంచి జిల్లా అధికారులతో గురువారం మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.చిన్నారులకు ఇస్తున్న కోడి గుడ్డును రెండు ముక్కలుగా చేసి ఇస్తే.. చిన్నారులకు తినేందుకు అనువుగా ఉండటంతో పాటు, గుడ్డులో ఏదన్నా నలత వున్నా గుర్తించి పడేయవచ్చని అన్నారు. కోడిగుడ్లను, వస్తువులను భద్రపరచుకునే వ్యవస్థను గత ప్రభుత్వం ఏర్పాటు చేయలే లేకపోయిందని తెలిపారు. ఆహార పదార్థాలను నిల్వ చేసుకునే పాత్రలను, కోడిగుడ్లను భద్రపరిచే రాక్‌లను త్వరలోనే అందజేస్తామని తెలిపారు. టేక్ హోం రేషన్‌లో భాగంగా ఇస్తున్న వస్తువుల నాణ్యతను లబ్ధిదారుల నుంచి లికిత పూర్వకంగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. ప్రతికూల పరిస్థితులను ప్రాంతాల్లో టేక్ హోం రేషన్‌ను వారింటికి తీసుకువెళ్లి ఇవ్వాలని సూచించారు. తద్వారా ఎక్కడైనా సమస్యలు ఏర్పడితే బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు.ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, మొదట వార్నింగ్ ఇచ్చి తర్వాత విధుల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూసే బాధ్యత సంబంధిత అధికారులదేనని, ఇక్కడ తప్పు జరిగిన అక్కడి అధికారులపై చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. ఇకపై అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలుంటాయని, సీఎం, మంత్రులు సైతం అంగన్వాడీ కేంద్రాలను సందర్శిస్తారని ఆమె స్పష్టం చేశారు.వచ్చే నెల 4 నుంచి జిల్లాల్లో పర్యటించి శాఖా పరంగా అమలవుతున్న పథకాల అమలు తీరు, పనుల పురోగతిని సమీక్షిస్తానని స్పష్టం చేశారు. పూర్వ ప్రాథమిక పాఠాలను బోధించేలా అంగన్వాడీ కేంద్రాలను సమాయత్తం చేయాలని ఆదేశించారు. దేశానికి ఆదర్శంగా మన అంగన్వాడీ పాఠశాలలు ఉండాలని.. ఆ దిశగా టీచర్లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దేవస్థానం మాజీ డైరెక్టర్ చింత శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**గజ్వేల్ ఆగస్టు 30(మన వార్త ప్రతినిధి జీ మురళి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ చింత శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో చింత శ్రీనివాస్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ చింత శ్రీనివాస్ యువతకు ఆదర్శమని వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న చింత శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పంజాల నర్సింలు గౌడ్ , రమణ, చింత కుమార్, పుచ్చకాయల శ్రీనివాస్, బలరాం రెడ్డి, నాయిని తిరుపతి, రాము తదితరులు పాల్గొన్నారు

## అనుమతులు లేకుండా డీజేలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు



**-నిబంధనలు విరుద్ధంగా డీ.జే నడుపుతూ పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తూ ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు నమోదు.**
**-సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.**
**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల పరిధిలోని పెద్దూర్ లోని డబుల్ బెడ్ రూమ్స్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా డిజేను రోడ్డు అడ్డంగా పెట్టుకొని ప్రజలకు ప్రజలకు ఇబ్బందులు కలుగచేస్తున్నారని డయల్100 కాల్ రాగానే అక్కడికి వెళ్లిన బ్లూ కోల్ట్ సిబ్బంది డి.జే ఆపమని చెప్పగా ఆపకుండా దొంతరవేణి నవీన్,దొంతర వేణి మల్లేష్, దొంతర వేణి రంజిత్ అను వారు పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తూ డయల్100 ట్యాబ్ ధ్వంసం చేయగా బ్లూ కోల్ట్ సిబ్బంది పిర్యాదు మేరకు డి.జే సీజ్ చేసి నవీన్, మల్లేష్, రంజిత్ లను లపై కేసు నమోదు చేసి ఈ రోజు వారిని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.సిరిసిల్ల ప్రజలకు విజ్ఞప్తి.నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలను పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో ఓటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడంజరుగుతుందని,గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు మళ్లీ డి.జే లు నడుపుతూ రోడ్లపై అనవసరంగా న్యూసెన్స్ చేస్తే తహసిల్దారు ముందు బైండోవర్ చేసి ఫోర్ ఫీట్ చేయించి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి ...



**- వెంటనే స్పందించిన పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ కమీషనర్ వెంకటయ్య కౌన్సిలర్ రియాజ్ లి**
**వికారాబాద్ జిల్లా . ఆగస్టు 30 ( మన వార్త ప్రతినిధి)**
.పరిగి పురపాలక పరిధిలోగల శాంతినగర్ ఏరియాలో నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి పెద్ద మోరికి ఆనుకొని ఉన్న గోడ పెద్ద మోరిలో పడడంతో వర్షం నీరు నిలిచిపోవడంతో జెసిబి సహాయంతో తొలగించడం జరుగుతుందన్న పురపాలక చైర్మన్ అశోక్ కుమార్ కమిషనర్ వెంకటయ్య కౌన్సిలర్ రియాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న సాయంత్రం కురిసిన భారీ వర్షానికి 9వ వార్డ్ శాంతినగర్ కాలనీలో పెద్దమోరీలోనాగులపల్లి సుధాకర్ ఇంటి ప్రహరీ గోడ పెద్ద మోరిలో పడడంతో దగ్గరుండి తొలగించడం, ప్రమాదవశాత్తు ఎవరికి ఏమి జరగలేదు కావున భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు కృష్ణ,దోమ శ్రీశైలం, బ్యాగారి రాములు,టీచర్ వెంకటయ్య,యస్వంత్ పురపాలక శానిటేషన్ విభాగం వినోద్ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకల



**-శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి-మేడ్చెల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి**
**ఉప్పల్, ఆగష్టు 30, మన వార్త**
చిల్కానగర్ డివిజన్ తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలను చిల్కానగర్ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి పిట్టల నరేష్ ముదిరాజ్కు కేక్ కట్ చేసి శాల్వతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పల్లె నర్సింగ్ రావ్ జల్లి మోహన్ ఈరెల్లి రవీందర్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఏదుళ్ల కొండల్ రెడ్డి గుడి మధుసూదన్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్ మాస శేఖర్ పల్లె రాజ్ కుమార్,కొక్కొండ జగన్,వేముల పరమేష్ పాపిరెడ్డి ఉమేష్ సింగ్ కొండా బాలేందర్ కల్వల సంతోష్ ముదిరాజ్ గంధమల్ల బాలరాజు, పాలమాకుల సురేష్,సీతరాజు యాదవ్ జిల్లాల ప్రవీణ్,చింటూ,బొబ్బాల నవీన్ రెడ్డి పత్తిపాక శంకర్ చారీ తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ చతుర్థి పనులను సందర్శించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి




**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి లో మేయర్ గద్వాల విజయలక్ష్మి అల్వాల్ సర్కిల్ 27 పెద్ద రాయుని చెరువు (బేబీ పాండ్) మరియు ఓల్డ్ ఆల్వాల్ మంగాపురంలోని ఫుట్బాల్ మైదానాన్ని సందర్శించారు. గణేష్ చతుర్థి ఏర్పాట్లకు సంబంధించి సరస్సులు శుభ్రపరచడం.లైటింగ్. రోడ్లు.నిర్వహణ ప్యాచ్ వర్క్స్.తాగునీటి కియోస్క్లు.శాంతి భద్రతలు.దోమల బెడద. ట్రాఫిక్ నియంత్రలు. విద్యుత్ సరఫరా. పారిశుద్ధ్యం వంటి వాటికి సంబంధించిన ఫాగింగ్ అన్ని శాఖల అధికారులు మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్. జోనల్ కమిషనర్ .అల్వాల్ డిసి.శ్రీనివాస్ రెడ్డి.అల్వాల్ ఎస్ హెచ్ ఓ.రాహుల్ దేవ్. ఎస్ ఈ.చిన్నరెడ్డి.ఎస్ ఈ. ఉదయ్ ఎంటమాలజీ . డి ఈ రఘుపతి. ఏ ఎం హెచ్ ఓ రజిని. ఎస్ ఎస్. ప్రభాకర్. ఈ ఈ. శ్రీకాంతి.ఏ ఈ యు బి డి. ప్రవీణ. నరసింహారెడ్డి. కాంగ్రెస్ నాయకులు" ఏ' బ్లాక్ అశోక్ రెడ్డి.సురేందర్ రెడ్డి.శ్రీశైలం.శ్రీనివాస్ గౌడ్ .వెంకటేష్.విష్ణు.సంపత్.సంతోష్ రెడ్డి.కృష్ణగౌడ్.శేఖర్.సదానంద్.దేవా.నవీన్.రాజు.భీమ్.వెంకటేష్.మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 30వ తేదీ లోగా సీఎంఆర్ ఇవ్వాలి



**-ముస్తాబాద్ మండలంలోని రైస్ మిల్లుల తనిఖీలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**ముస్తాబాద్, ఆగస్టు 30, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రైస్ మిల్లర్లు 2023-24 సీజన్ ఖరీఫ్ సీఎంఆర్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ లోని తిరుమల, శ్రీనివాస, నామాపూర్లోని ధన లక్ష్మి, సప్తగిరి, పోత్గల్ లోని బాలాజీ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్, బియ్యం నాణ్యతను పరిశీలించారు. సీఎంఆర్ లక్ష్యం ఎక్కడి వరకు పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. అన్ని రైస్ మిల్లులకు అప్పగించిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెల 30 వ తేదీలోగా ఇవ్వాలని సూచించారు. డేట్ మళ్ళీ పొడగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు ఉన్నారు.రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలి.తహసిల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ముస్తాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, ఆఫీస్ ఆవరణ పరిశీలించారు. కార్యాలయాన్ని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ సురేష్ కు సూచించారు. మీ సేవా దరఖాస్తులు, ధరణి పెండింగ్ అప్లికేషన్స్ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పలువురు రైతులతో మాట్లాడారు.కేజీబీవీ విద్యాలయం తనిఖీ ముస్తాబాద్ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్నహా ఆహార పదార్థాలు నాణ్యత ఎలా ఉందో చూసి విద్యార్థులతో మాట్లాడారు. ఆఫీస్ రూమ్ లో రిజిస్టర్లు, స్టోర్ రూమ్ లో నిల్వచేసిన బియ్యం, ఆహార పదార్థాల తయారీ వినియోగించే వస్తువులను పరిశీలించారు.

## పదవి విరమణ పొందుతున్న హోం గార్డ్ మల్లయ్యకి జిల్లా పోలీస్ ఆత్మీయ వీడ్కోలు



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న పి.మల్లయ్య ను ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ , పౌర్ణమి,పాల్గొన్నారు..

## డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి



**-అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం**
**వికారాబాద్ జిల్లా. ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి) .**
ఆగస్టు 28న వికారాబాద్ లోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని అన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరోపించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని అన్నారు. తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో కూడా నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయన్నారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. ఆగస్టు 30 (మన వార్తా ప్రతినిధి).**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు లో ఉన్న శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు,

## సిఐటియు ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ఎంఈఓ కి వినతిపత్రం అందజేత..



**వేములవాడ, ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులను కలుపుకొని ఎంఈఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత కొంతకాలంగా ఈ జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల డబ్బులు సరైన సమయంలో రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువలన మధ్యాహ్న భోజన కార్మికులు వచ్చే సోమవారం నుంచి స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు తమ సొంత జేబు నుంచి డబ్బులు పెట్టి కోడిగుడ్లు కొనుగోలు చేసే పరిస్థితి లేనందున, ఈ ప్రభుత్వం సరైన సమయంలో వారి బిల్లులు చెల్లించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి వచ్చే సోమవారం నుంచి విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టడం అనేది బందు చేయడం జరుగుతుంది. కావున ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో స్పందించి వెంటనే వారికి ఉన్న పూర్తి సమస్యలు, పెండింగ్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల డబ్బులు పూర్తిగా చెల్లించాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు మధ్యాహ్న భోజన రంగం కమిటీ పక్షాన డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికులు బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మంగళహారతులు ...



**గంభీరావుపేట ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**
అమ్మవారికి మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మంగళహారతులు సమర్పించడం జరిగింది తరువాత తీర్థ ప్రసాద స్వీకరించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పార్టీ సభ్యత్వం పై చర్చా సమావేశం



**జహీరాబాద్, ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు పై ఆ పార్టీ నాయకులు చర్చా సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్ కల్ మండలం ఎస్ఎస్వి రెస్టారెంట్ లో బీజేపీ న్యాల్ కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ సభ్యత్వం డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ అసంబ్లీ కాన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా నౌబాద్ జగన్నాథ్ మాట్లాడుతూ బీజేపీ న్యాల్ కల్ మండలం లో అన్ని గ్రామాల లోని భూత్ లలో సభ్యత్వం నమోదు చేయాలని, ఈ ప్రక్రియ మిస్డ్ కాల్ 8800002024 కి కాల్ చేసి సభ్యులు గా చేరవచ్చని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభం చేస్తున్నారని, రాష్ట్ర లో 4వ తేదీన ప్రారంభం అవుతుందని, జిల్లాలో 5వ తేదీన, మండలం లో 6వ తేదీ నుండి, అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు. న్యాల్ కల్ మండలంలో 62 భూత్ లకు గాను, 12000 మంది సభ్యులు చేరాబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాల్ కల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్, కార్యదర్శులు రాహుల్ పలింకార్, శ్రీకాంత్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం మండలం అధ్యక్షులు వాసు మడివల్, గిరిజన మోర్చా అధ్యక్షులు అరవింద్ చౌహన్, సీనియర్ నాయకులు వీరన్న పటేల్, వడ్డి గ్రామ అధ్యక్షులు గుండయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే




**జహీరాబాద్, ఆగష్టు 30 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యాల్కల్ మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి, రాజు పటేల్, ప్రవీణ్ పాటిల్, మహేష్, స్వామిదాస్, వసీం, జైరాజ్, వెంకట్, సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**చిల్కానగర్, ఆగస్టు 30, మన వార్త**

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని హేమ నగర్ కాలనీలో న్యాల పోగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అక్షిత మెన్స్ పార్లర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని షాపుని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అధునాతనంగా ఏర్పాటుచేసిన పార్లర్ యజమాని న్యాల పోగుల శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, యువజన సంఘాల నాయకులు దూదేకుల మౌలాలి, నీరుడు అంజన్ కుమార్, కొండి రాజశేఖర్ రెడ్డి, ఏర్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి



**చిల్కానగర్, ఆగస్టు 30, మన వార్త**

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని హేమ నగర్ కాలనీలో న్యాల పోగుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అక్షిత మెన్స్ పార్లర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని షాపుని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అధునాతనంగా ఏర్పాటుచేసిన పార్లర్ యజమాని న్యాల పోగుల శ్రీకాంత్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, యువజన సంఘాల నాయకులు దూదేకుల మౌలాలి, నీరుడు అంజన్ కుమార్, కొండి రాజశేఖర్ రెడ్డి, ఏర్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ప్రస్తుత టెక్నాలజీ కాలంలో కంప్యూటర్ లాంగ్వేజెస్ చాలా అవసరం




**గంభరావుపేట్ ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట లో టాస్క్ అండ్ కెరీర్ గైడ్ ఇన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ప్రోగ్రామింగ్ ఏజెన్షియల్స్ ఇన్ పైతాన్ పై మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ కాలంలో ప్రతి కంప్యూటర్ లాంగ్వేజెస్ కూడా చాలా అవసరమని, మూడు రోజులపాటు జరిగే కార్యక్రమానికి వచ్చిన రిసోర్స్ పర్సన్ రత్న గారు చెప్పే అటువంటి అన్ని విషయాలను విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా శ్రద్ధగా విని అవగాహన పెంచుకోవాలని సూచించారు పైతాన్ అనేది సాధారణ ప్రోగ్రామింగ్ భాష చదవగలిగే మరియు అర్థమయ్యేలా రాయగలిగే భాష. మిషన్ లెర్నింగ్ వెబ్ డెవలప్మెంట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మరి న్నింటితో సహా వివిధ డొమైన్లు మరియు సెక్టార్ల కోసం ఈ పైతాన్ లాంగ్వేజ్ ని ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్, ధర్మపురి, వాణి, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ ఆది విష్ణు మనోహర్,శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# తూ.. తూ...మంత్రంగా పౌరహక్కుల దినోత్సవం...



**-హాజరు కాని అధికారులు..!**
**-హెచ్చరించిన దళిత సంఘాల నాయకులు..**
**-నేడు నిర్వహిస్తామని సర్క్యులర్ విడుదల చేసిన ఎమ్మార్వో...**
**శంకరపట్నం,ఆగస్టు 30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం తూతూ.. మంత్రంగా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం పట్ల దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, ఎమ్మార్వో,పూర్తిస్థాయిలో అధికారులు గైర్హాజరు పట్ల దళిత సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో అధికారులు హాజరైనప్పుడే పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని ఆర్ఐ,మరియు ఎంపీఓలను హెచ్చరించారు.మళ్ళీ నేడు లింగాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఎమ్మార్వో బత్తుల భాస్కర్ సర్క్యులర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కాసగోని ప్రభాకర్, ఏఎస్ఐ సుధాకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్, ప్రధాన కార్యదర్శి ఓదెలు,మోరె శ్రీను, మాజీ ఎంపిటిసి రాజ కొండయ్య, చల్లూరి రాజేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో ఆయుష్ యునాని వృద్ధాప్య వైద్య శిబిరం..



**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం వావిలాలలో ప్రభుత్వ యునాని వైద్యశాల ఆధ్వర్యంలో డిపార్మెంట్ ఆఫ్ ఆయుష్ తెలంగాణ ప్రభుత్వం 50 వయసు పై బడిన వృద్ధులకు వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ క్యాంప్ నందు రక్తపోటు, మధుమేహం,షుగర్, కీళ్ల నొప్పులు,నడుమునొప్పి, అర్శ మొలలు మొదలగు వాటికి పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి జి.ప్రవీణ్ కుమార్, డాక్టర్ షబానా అజీజ్, ఫార్మా సిస్ట్ పావని,హెచ్.ఈ మోహన్ రెడ్డి,హెచ్.ఏస్ సదానందం, ఎస్.ఎన్.ఓ. సంపత్,ఎ.ఎన్.మ్ రమ మరియు వావిలాల స్పెషల్ ఆఫీసర్ నవీన్ మరియు వావిలాల ఖాదీ సూపర్డెంట్ శ్రీనివాస్, మేనేజర్స్ సతీష్, సంతోష్ గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడలలో గెలుపోటములు సహజం...



**-ఆటలలో ఓడిపోతే బాధపడొద్దు మళ్లీ ప్రయత్నం చేయాలి...**
**-మానకొండూర్ ఎమ్మెల్యే: కవ్వంపల్లి సత్యనారాయణ**
**-శంకరపట్నం,ఆగస్టు 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

క్రీడలలో గెలుపోటములు సహజమని ఓడినా గెలిచినా బాధపడొద్దని తప్పకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో68వ మండల స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడోత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరణ చేసి అండర్ -14 మరియు అండర్-17 బాలికల కబడ్డీ,వాలీబాల్, ఖోఖో పోటీలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఆటలలో గెలుపు ఓటములు సహజం అని గెలిచినా ఓడినా బాధపడొద్దు అన్నారు. విద్యార్థులు చదువులో ఆటల్లో ముందు ఉండాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి అని తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.ఇప్పుడు మండల పోటీల్లో గెలిచి రేపు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరి తల్లిదండ్రులకు మీ ఊరికి మీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో క్రీడలలో నైపుణ్యత కనబరిచిన విద్యార్థులకు నా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, తహాసిల్దార్ బత్తుల భాస్కర్, ఎంఈఓ మధుసూదన చారి, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


# నందమూరి బాలకృష్ణ సినీ రంగ స్వర్ణోత్సవ వేడుకలు




**-దూదేకుల మౌలాలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అభిమానులు**
**ఉప్పల్, ఆగస్టు 30, మన వార్త**

నందమూరి బాలకృష్ణ సినీరంగంలో ప్రవేశించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగాహౌనందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దూదేకుల మౌలాలి ఆధ్యర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఎన్.టి.ఆర్ విగ్రహం దగర కేక్ కటింగ్ కార్యక్రమం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ మూడు తరాల అభిమానులను అలరిస్తూ నేటికీ అగ్ర హీరోగా అభిమానించబడుతున్న నటుడు బాలకృష్ణ అని కొనియాడారు.ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ , నీరుకొండ సతీష్ బాబు, తిక్క ప్రకాష్ ,యాదగిరి, వీరభద్రరావు, కృష్ణ మూర్తి, ప్రసన్న కుమార్, గెద్దాడ అవినాష్, వంటిపల్లి మణికంఠ, పరంధామ,పరమేష్, కరుణ్, జాని పాషా, సాయి, రవి బ్రహ్మ, నరేంద్ర మరియు నందమూరి బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొనటం జరిగింది.

# రేషన్ డీలర్ల దుకాణాలకు దరఖాస్తులు స్వీకరణ



**గంభీరావుపేట ఆగస్టు 30 : మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజున ఎమ్మార్వో లగిశెట్టి భూపతి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ చౌక ధరల దుకాణం డీలర్ నియామకానికి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండలంలో ఆరు రేషన్ దుకాణాలు ఖాళీ ఉన్నాయని తెలిపారు గంభీరావుపేట మండల కేంద్రంలో రెండు, ఒకటి ఎస్సీ మహిళ, రెండవది బిసిఇ మహిళా లకు కేటాయించారని, దమ్మన్నపేట ఓసీ జనరల్, లక్ష్మీపూర్ ఎస్టి మహిళ, రాజుపేట, బిసిఏ మహిళ, వడ్డెర కాలనీ, బీసీ బి మహిళా లకు కేటాయించారని, దరఖాస్తు చేసుకోవలసిన వారు 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయసు కలిగి పదవ తరగతి పాసై ఉండాలని అర్హతలు గల అభ్యర్థులు తేది: 29.08.2024 నుండి తేది: 04.09.2024 రోజులలో పని దినములలో వారి దరఖాస్తులను ఉ. 11 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు ఆర్జీలను వ్యక్తిగతముగా సంబంధిత మండల తహశీల్దార్ కార్యాలయములో ధాఖలు చేయవలెను, చివరి తేదీ సెప్టెంబర్ 4 వరకు దరఖాస్తు చేసుకోవాలని. గడువు ముగిసిన తదుపరి అందిన ఆర్జీలు తీసుకొనబడవు మరియు దరఖాస్తుకు గుర్తింపు నిమిత్తం (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించి సంబంధితతహశీల్దార్ సంతకముతో ధ్రువీకరించుకోవాలని.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని రిలే దీక్ష..




**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, అక్రమ నిర్మాణాన్ని కూల్చి కూల్చివేయాలని రిలే దీక్ష చేపట్టారు. జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వం స్థలంలో ప్రైవేటు వ్యక్తి ప్రహరి నిర్మించడంతో పట్టణంలో వివాదాస్పదమవుతోంది.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యలయం ప్రక్కన ఉన్న (పెసర బండ)467 సర్వే నంబర్ లో తొమ్మిది గుంటలు ప్రభుత్వ స్థలం ఉన్నట్లు 2018 లో రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. దీనికి అనుకొని వున్న పట్టా భూమిని కలుపుకొని ప్రభుత్వ స్థలాన్ని కలుపుకొని ప్రహరి నిర్మించారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అక్బర్ పాషా,సీనియర్ సోషల్ వర్కర్ గుర్రపు మహేంద్రనాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్ష చేపట్టారు. ప్రభుత్వ స్థలమైన సర్వే నంబర్ 467 కు సంబంధించిన (పెసరు బండ) ప్రభుత్వ స్థలంను కొందరు కబ్జా చేసి సర్వే నంబర్ 654 పట్టాగా మార్చారని ఆవేద వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కోరులనుండి రక్షించాలని డిమాండ్ చేశారు.లేని యెడల రిలే దీక్ష ను ఆమరణ నిరాహారదీక్షకు పునుకుంటామని హెచ్చరించారు.

# కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు




**మహబూబ్ నగర్. ఆగస్టు 30 (మన వార్త ప్రతినిధి ).**
మహబూబ్ నగర్ పట్టణంలోని బ్రాహ్మణవాడి వీధిలో వెలసిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని రంగురంగుల గాజులతో అలంకరించి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేశారు. మహా మంగళ హారతులు చేసి నైవేద్యం సమర్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందించారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యోదయ విద్యార్థులు ఎంపిక..



**జమ్మికుంట, ఆగస్టు 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 68 మండల స్థాయి క్రీడా పోటీలలో అండర్ 14 విభాగంలో కబడ్డీ పోటీలో జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రథమ స్థానం సాధించిన సాత్విక్, హేమంత్, కౌశిక్, లక్ష్మణ్, శివకుమార్, శుక్షిత్,యోగేందర్, స్నేహిత్, రాము, సాకేత్ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ యెబుషి రామస్వామి, డైరెక్టర్లు యెబుషి జ్యోతి,యెబుషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యెబుషి మహాలక్ష్మి అభినందించారు.

# ఘనంగా వరలక్ష్మి దేవి వ్రత పూజలు



**శంకరపట్నం,ఆగస్టు 30(మన వార్త ప్రతినిధి)**
శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా కేశవపట్నం గ్రామంలో మహిళలు వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజలు చేశారు. పూజ గదిల బలిపీఠం ఏర్పాటు చేసి అమ్మవార్లను పువ్వులతో అలంకరించారు. దేవతలకు పండ్లు పూలు స్వీట్లు నైవేద్యంగా సమర్పించారు. అష్టోత్తర శతనామావళి,కనకధారా స్తోత్రం పటించారు.కుంకుమ పసుపులను వాయినాలుగా సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, రాధా, మహేశ్వరి, పల్లె స్వరూప, శ్రీదేవి, కనకలక్ష్మి, స్వప్న, పద్మ, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లను కూలగొట్టడం సరికాదు...



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ లోని ఆదర్శ నగర్ 523 సర్వే నంబర్ లో ఇండ్లు కూలగొట్టిన బాధితులతో మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ కలిసి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ ఐఏఎస్ ని కలసి వినతిపత్రాన్ని అందచేయడం జరిగింది.వికలాంగులు, అంధులని చూడకుండా ఇండ్లను సైతం కూలగొట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పట్టాలు ఇచ్చి అదే ప్రభుత్వం అక్కడ కట్టుకున్న ఇండ్లను కూలగొట్టడం సరికాదు. నోటీసు లేకుండా ఇండ్లు కూలగొట్టాలని చట్టంలో లేదు. పట్టాలు నిజమైనవి కాకపోతే విచారణ చేసి బాద్యులపై చర్యలు తీసుకోవాలి. అంతే కానీ రూపాయి రూపాయి కూడా గట్టుకొని ఇండ్లు కట్టుకుంటే వారి ఇండ్లను కూలగొట్టడం సరికాదు. మానవీయ కోణంలో ఆలోచన చేసి కూలగొట్టిన ప్రాంతంలోనే ఇండ్ల నిర్మాణం చేయడంతో పాటు నిర్మాణం పూర్తి అయ్యే వరకు తాత్కాలిక వసతి సౌకర్యం కల్పించాలి. పేద ప్రజలకు న్యాయం చేసి, వెంటనే ఘటనపై విచారణ చేసి బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## శాశ్వత పరిష్కారం చూపిస్తా ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ . ఆగస్టు 30. (మన వార్త ప్రతినిధి )**
శాశ్వత పరిష్కారం చూపిస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్రిష్టియన్ పల్లి లోని సర్వే నెంబర్ 523 లో తాత్కాలిక నిర్మాణాలు చేసుకొని నివాసం ఉంటున్న పలువురు బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే ని కలిసి మేము తెలిసో తెలియకో దళారులను నమ్మి మోసపోయామని, మాకు ఎలాంటి అధికారిక పట్టాలు లేకున్నా ఇతరుల మాటలు నమ్మి ప్రభుత్వ భూములో ఎలాంటి అనుమతులు లేకుండా తాత్కాలిక నిర్మాణాలు చేసుకున్నాము. అందుకు గత రెండు రోజుల క్రితం ప్రభుత్వ అధికారులు తమ నివాసాలను నేలమట్టం చేశారని ఎమ్మెల్యే గారికి విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , కొంతమంది దుర్మార్గులు మిమ్మల్ని మోసం చేశారని, ప్రభుత్వ భూములను ఆక్రమించి లక్షల్లో డబ్బులు దండుకొని , మిమ్మల్ని మోసం చేశారని, వారిలాగా కాకుండా, నేను మీకు న్యాయం చేస్తానన్నారు. మీకు అండగా ఉంటానని, భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మీరు మండల తహశీల్దార్ కార్యాలయం లో మీ వివరాలు, ఆధార్ కార్డు ను అందజేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు పథకాలలో మీకు ప్రాధాన్యత ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అల్మాస్ ఫంక్షన్ హాలు లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తూ వారికి కావాల్సిన భోజనం, దుప్పట్లు తదితర అవసరాలు ఏర్పాట్లు చేశారు.

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు



**మంచిర్యాల్ ఆగస్ట్ 30 ( మన వార్త ప్రతినిధి)**
సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు..

# కాంగ్రెస్ పార్టీ వశమైన పిర్జాదిగూడ కార్పొరేషన్



**-పిర్జాదిగూడ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్**
**మేడిపల్లి, ఆగష్టు 30, మన వార్త**
మేడ్చల్ జిల్లా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా అమర్ సింగ్ శుక్రవారం నాడు ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పిర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం నుంచి నూతన మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ర్యాలీగా బయలుదేరి ఎం కాన్వెంషన్ హాల్ కు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు తిని సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ తనను నమ్మిన పిర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజలకు న్యాయం చేస్తానని, పెండింగ్ లో ఉన్న ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు. సహకరించిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పిర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు తుంగతుర్తి రవి కీ, కార్పొరేటర్లకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మెడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే లు మలిపెద్ది సుదీర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని వ్యక్తికి గాయాలు

**శంకరపట్నం ఆగస్టు 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల నారాయణ(65) బీసీ కాలనీలోని తన కూతురి ఇంటి వద్ద నుండి తన ఇంటికి వెళ్తుండగా వాటర్ ప్లాంట్ వద్ద హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఓ యువకుడు ద్విచక్ర వాహనంతో ఎదురుగా ఢీకొట్టాడు.ఈ ఘటనలో గాజుల నారాయణ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా 108 లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# వడ్డీ వ్యాపారం చేస్తున్న శ్రీ గాధ గణేష్ పై కేసు



**గంభీరావుపేట ఆగస్టు 30 మన వార్త ప్రతినిధి**
చెందిన శ్రీ గాద గణేష్ అను అతడు అవసరం ఉన్నవారికి అప్పుగా పైసలు ఇస్తూ అధిక వడ్డీ వసూలు చేస్తూ, అతడు వడ్డీ వ్యాపారం నడిపిస్తూడని సమాచారం మేరకు అతని ఇంటికి వెళ్లి అతని విచారించి అతని ఇంట్లో తనిఖీ చేయగా 2 చెక్కులు 15 ప్రామిసరీ నోట్ల ఒక వర్జినల్ పేపరు లభించినాయి శ్రీ గాద గణేష్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది

# ద్విచక్రవాహనం దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు

**శంకరపట్నం ఆగస్టు 30(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తన ద్విచక్ర వాహనం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన కల్లూరి అనిల్ మిషన్ భగీరథలో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన ఇంటి ముందు పెట్టిన ద్విచక్ర వాహనాన్ని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని శుక్రవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.